


ఇంద్రగంటి జానకీబాల

# అడుగడుగున గుడి ఉంది



తారంగం అత్తయ్య అంటే ఆ వీధిలో అందరికి ఇష్టం, అనడం కంటే ఆమెను ఎదిరించలేని బలహీనత యిష్టంగా మారిందనడం సబబు.

మెయిన్ రోడ్డుకి ప్రక్కగా, వంకరుగా పొడుచుకొచ్చిన గేదె కొమ్ములా వుంటుందా చిన్న వీధి. దానికి మొదలు, చివరా అంతా కలిపితే నాలుగే యిళ్ళు. ఎదురు బొదురుగా ఎనిమిదిళ్ళు. అయితే ఆ యిళ్ళలో ఎంతమంది వుంటారో వాళ్ళని పుట్టి-చిన బ్రహ్మను పిలిచి అడిగినా తల గోక్కుని (నాలుగు తలలు) వేళ్లు లెక్కబెడితే గాని చెప్పలేడు. చిత్రంగా ఆ కాసిని యిళ్ళ మధ్య లోలోపలగా ఏనాటిదో రాములవారి గుడి ఒకటి వుంది.

అది గుడి అనటానికి ఆస్కారం తక్కువ వున్నా, చక్కని నిలువెత్తు విగ్రహాలు ప్రతిష్ఠించి పూజ కనుకూలంగా ఏర్పరచిన ఆ మంటపాన్ని చూస్తే, అది గుడేనేమో అనక తప్పదు. అయితే ఆ దేవుడిచుట్టూ బోలెడు మంది జనం. దేవుడికి నిజంగా వూపిరి సలపనంత మంది జనం.

ఆ దేవుడి ప్రక్కనే ఒక చిన్నగదిలో తారంగం అత్తయ్య వుంటుంది. ఆమె రోజు దేవుడి దగ్గర శుభ్రంగా కడిగి, ముగ్గుపెట్టి, దీపం వెలిగిస్తుంది. ఏదో ఒక నాటికి అదొక పెద్ద పుణ్యక్షేత్రంగా మారి పోతుందని ఆమె తరచు అంటూ వుంటుంది.

ఆమెకు తారంగం అత్తయ్య అనేది అందరూ పెట్టిన పేరేగాని- అసలు పేరు కాదు. ఆ అసలుపేరు ఎవ్వరికీ తెలియదు. ఒకవేళ తెలిసినా అది ఇప్పటికి గుర్తు కూడా వుండదు. నిజానికి ఆమెకే జ్ఞాపకం వుండివుండదు.

ఒక శ్రీరామనవమినాడు ఆమె సొంత ఖర్చుతో కల్యాణం చేయించి వడపప్పు, పానకం అందరికీ ప్రసాదం ఇచ్చింది. ఆ నాడు రాత్రి కొందరు ముత్తయిదువులను పిలిచి వారిచేత నాలుగు పాటలు పాడించింది. అంతా కలిసి ఆమెను బలవంతం చేస్తే 'తారంగం తారంగం తాండవకృష్ణా తారంగం' అని పాడింది. రాములువారి దగ్గర ఆమె ఆ పాట ఎందుకు పాడిందో తెలియదుకాని, బహుశా మరోటి రాక పాడి వుంటుందని అంతా సరిపెట్టుకున్నారు. ఏది ఏమైనా ఆనాటి నుంచి ఆమె పేరు తారంగంఅత్తయ్యగా స్థిరపడిపోయింది. ఆమె నిద్రపోయినప్పుడు తప్ప మిగిలిన సమయంలో సాధారణంగా ఎవ్వరితోనో తగాదా పెట్టుకునో, జుట్టు విరబోసుకుని ఆనాంతికంగా రంకెలు



## దీపావళి శుభాకాంక్షలు!

శరత్ సాహిత్యం 330-00
(16 భాగాల సెట్టు)
చలం —చలం 16-00
గీతాంజలి —చలం 6-00
అడవి మల్లె —వాసిరెడ్డి సీతాదేవి 12-00
సంధి యుగంలో స్త్రీ 12-00
వెన్నెల చీకటి 10-00
రావుడు —కె. రామలక్ష్మి 8-00
రాతి రథాలు రెక్కల గుర్రాలు
—కొమ్మూరి వేణుగోపాలరావు 16-00
కేదారగౌళ
—కాశీనాధుని సువర్చలాదేవి 15-00
దర్పణంలో మనిషి
—సియస్పీ మురళి 12-00
జాతి నిర్మాతలు
—గొర్రెపాటి వెంకట సుబ్బయ్య 8-00
ముష్టి యుద్ధం
—యండమూరి వీరేంద్రనాథ్ 3-00
ఫర్ సేల్ —శశి మోహన్ 3-00
వశీకరణం
—డి.వి. రమణమూర్తి 3-50
పునర్జన్మ
—బెల్లంకొండ రామదాసు 4-00

దేశీ

దేశీ బుక్ డిస్ట్రిబ్యూటర్స్,
కాంగ్రెస్ ఆఫీస్ రోడ్,
విజయవాడ-520002.

&

దేశీ బుక్ హౌస్,
నారాయణగూడ,
హైదరాబాద్-500 029.


పెడుతూనే వుంటుంది. ఒకవేళ ఆమెకు ఎవరూ తగవుకి దొరక్కపోతే, మరొకరి తప్పునైనా కయ్యానికి కాలు దువ్వుతుంది. అందుకే వీధిలో ఎవరికైనా ఆమె అంటేనే పరమ భయం!

అసలే వికృతమైన లావు. చిన్న కొబ్బరి కాయంత తల. గుప్పెడు జుట్టు. నోరు మూసుకున్నా తోసుకొచ్చే రెండు ముందర పళ్ళు తంత్రాలకోసం, తగవుల కోసం తారట్లాడే కళ్ళు మామూలుగా వున్నప్పుడు భక్తిగురించి, వేదాంతం గురించి వుపన్యాసాలు దంచి పారేస్తుంది. ఆమె చేసే చేతలు, చెప్పే కబుర్లు ఎప్పుడూ కలవ్వు. వెనుక నవ్వుకున్నా, ఎదురుపడి అంతా సలాములు చేస్తారు.

ఆరోజు విజానికి మామూలుగానే తెల్లారింది. అయితే మళ్ళీ మామూలుగా రాత్రి అవలేదు. ఎవరో నలుగురైదుగురు ఆఫీసర్లు గుడికి వచ్చి, నాలుగు వైపులా పరికించి చూశారు. తారంగం అత్తయ్యని అనేక ప్రశ్నలు వేశారు. అన్నిటికీ సుదీర్ఘమైన సమాధానాలు చెప్పి తన శేష జీవితం శ్రీరాముల వారి చెంత వెళ్ళమారిపోవాలని తేల్చిందామె.

ఆమె భక్తికి, సేవకి వచ్చినవారు ముగ్ధులైనారు కాగితాల మీద ఏవేవో రాసుకుని వెళ్ళారు. నిజంగానే గుడికి దశ మారింది. ప్రభుత్వం డబ్బు మంజూరు చేసింది.దానికి అంతా తారంగం పెత్తనం కాకపోయినా ఆమె మాట వేదం. తారంగం అత్తయ్య వెలిగించి వదిలిన తారాజువ్వలా లేచింది. ఇప్పుడా వీధికి మహారాణి. చకచకా గుడికి వెల్లలు, రంగులు అన్ని హంగులూ అమిరాయి. అంతవరకు నిద్రపోతున్న చుట్టుప్రక్కల భక్తులంతా ఒక్కసారి పులిక్కిపడిలేచినట్లు లేచారు. ఒకరిమీద ఒకరు పోటీలుపడి గుడికి విరాళాలు యిచ్చారు. కొంతమంది ట్యూబ్‌లైట్లు, మరికొందరు ఫ్యానులు, అర్చన గంటలు, హారతిపళ్ళాలుఅన్నీ అవేవ్వయంగానడిచి వచ్చాయి. ఉన్నట్టుండి ఒక పెద్ద వ్యాపారస్తుడు ఆ గుడి చూడవచ్చి, ఒక రికార్డు ప్లేయరు, కొన్ని రికార్డులు విరాళం ఇచ్చాడు. ఆనాడు గుడిలో సంగీతం దద్దరిల్లిపోయింది. చుట్టుప్రక్కల జనానికి అది పన్నీటి జల్లులా అనిపించింది. అసలు చాలమందికి అక్కడ పనీపాటా లేదు. ఏదో కొద్దిమందికి వున్నా వారికి ఇన్నాళ్ళకి భక్తిమార్గం గోచరించినట్లు గ్రహించి తరించారు. గుడికి వచ్చిన కొత్త గొప్పవాళ్ళు ఎవరైనాసరే ఏవో రెండు రికార్డులు కొని ఘనంగా యిచ్చి వెళ్తున్నారు.

ఇంక పొద్దున్నే లేచి అయిదు గంటలకు తారంగం అత్తయ్య మడికట్టుకు పాటలు వెయ్యటం మొదలుపెడుతుంది. గుడికి రెండు వైపులా రెండు స్పీకర్లు గట్టిగా బిగించి పారేయించిందామె. ఎవరైనా పొరపాటున ఒక పది నిముషాలు నిద్రలేవడం ఆలస్యం చేద్దామన్నా "మేలుకో శ్రీరామా" అని మైకు ఊదరకొట్టి మరీ లేపేస్తుంది. గుళ్ళోవున్న రాతి విగ్రహం అసలు నిద్రపోయాదో లేదో తెలియదు గాని- ఒకవేళ నిద్రపోతే పులిక్కిపడి అదిరే గుండెలతో కలత నిద్రతో లేచి కూర్చుంటాడు.

తారంగం అత్తయ్య హృత్రం చిత్తశుద్ధితో నిజంగా శ్రీరాముడ్ని నిద్రలేపే ప్రయత్నంతోటి గ్రామఫోన్ తెరుస్తుంది. నిజమే మరి:పాపం పూర్వం ఈ హంగులన్నీ లేవు. అప్పుడెంత కష్టాలు పడ్డారో నిద్రలేపడానికి. ఇప్పుడా బాధలేవీ లేవు. హాయిగా రికార్డు పెట్టేస్తే అది ఒకటా రెండా, నలభై అయిదు నిముషాలు వివిధ రకమైన వికారాలతో పాడి పాడి దేవుడ్ని సహితం విరక్తుణ్ని చేసిపారేస్తుంది.

కొత్తలో అందరూ మోజుగానే విన్నారు."ఏమయ్యా రామయ్యా"అంటూ ఎలా బతకాలో బాధపడుతూ శ్రోతల్ని కాసేపు చంపేసి, 'భలేవాడివి శ్రీరామా' అంటూ గంతులేసి (పాటతో).

"వినుడు వినుడు రామాయణ గాథా" అంటూ ఘోషించి ఊదరకొట్టి పారేస్తుంది.

క్షీరసాగర మథనంలోంచి పుట్టుకొచ్చిన అమృతం మాట ఎలావున్నా హాలాహలాన్నికూడా భరించాలి అని ఒక్కొక్కరే మనసుతో గ్రహించటం మొదలుపెట్టారు. భక్తిపేరుతో, సంగీతం పేరుతో హోరెత్తిపోతున్న రికార్డుల కార్యక్రమంతో ప్రతివారికీ పిచ్చెత్తిపోతున్నట్లుగా వుంది.

అంతకాలం ఎక్కడున్నారో తెలీకుండా వాళ్ళ గొడవలో వాళ్ళుండే రాజు, రమేష్ బెంగతో బిక్కముఖాలు పెట్టారు. పోనుపోనూ అదిభరించరానిదై పోయింది. వచ్చే పరీక్షల్ని తలుచుకుని. హోరెత్తిపోతున్న పాటల్ని వింటూ చదివేది ఒక్కముక్కా అర్థంకాక పిచ్చిగా అటు, ఇటు తిరుగుతున్నారు.

వర్ధనమ్మగారికి అసలే నరాల బలహీనత అందుకోసం మందులు వాడుతూ, కాస్తంత విశ్రాంతిగా వుంటూ కాలక్షేపం చేస్తోంది. ఈ శబ్దం వినీ వినీ ఆమె దడదడ లాడిపోతోంది. తలకాయ మీద సమ్మెట పోట్లు.

విన్నమాటలే వినాలి. అదీ తలకాయ ఎగిరిపోయే శబ్దంతో. ఆ స్పీకరు నోరు మూసేహక్కు, ధైర్యం ఎవరికీ లేక వాళ్ళ సొంత రేడియోలు మాత్రం మూసేసుకున్నారు. ఎవ్వరు వెళ్ళి తారంగం అత్తయ్యకి చెప్దామన్నా భయమే. పిల్లిమెళ్ళో గంట కట్టాల్సిన ఎలుకల్లా అంతా తర్జనభర్జనలో పడిపోయారు. మొత్తానికి ఒక ఆరుగురు విద్యార్థులు ఇంకీ బాధ భరించడం కష్టమని ఒక మంచి ముహూర్తం చూసుకుని తారంగం అత్తయ్య దగ్గరకి రాయబారం వెళ్ళారు.

"కాస్త ఈ పాటలు వెయ్యటం ఆపితే మేము చదువుకుంటాము" అన్నారు. శివమెత్తి లేచింది, తాండవనృత్యం చేసింది.

"ఒరే కుర్రకుంకల్లారా! సన్యాసుల్లారా కళ్ళోతాయ్రా! ఇది దేవుడి గుడ్రా! అది దేవుడి ఆరాధన్రా! మీ చదువులు చట్టుబండలైపోనూ! ఇంత భయమూ, భక్తీ లేకుండా పోయారే మర్రా!" అంటూ దులి పేసింది. చుట్టు పక్కల అంతా కళ్ళప్పగించి చెవులు రిక్కించి వుండి పోయారేగాని నోరు మెదపలేదు. ఒక్క వర్ధనమ్మ మాత్రం వచ్చి "నాకసలే దడ, ఈపాటలు రోజూ వినలేకపోతున్నాం. రాత్రంతా నిద్ర పట్టక పట్టక ఏ తెల్లారగట్టో పడుతోంది." ఆమె మాట పూర్తి కాకుండానే తారంగం అత్తయ్య రంకెలెయ్యడం మొదలెట్టింది. "అయ్యో అయ్యో! ఇదెక్కడి చోద్యమమ్మా కమ్మని పాటలు వింటుంటే-, అందులో దేవుడి పాటలు వింటుంటే ఎక్కడి రోగాలూ పోతాయంటారు. ఇక్కడ విరుద్ధంగా వుంది- నీకంత మొద్దు నిద్దెందుకు? ఇదిగో వర్ధ


మా ఖాతాదారులకు, డీలర్లకు దీపావళి శుభాకాంక్షలు!




14. నెం. 212, బి 1, నాగులకుంట రోడ్డు, నంద్యాల. 15. గాంధీ బొమ్మవద్ద, మెయిన్ బజార్, నరసరావు పేట
16. అమ్మవారిశాల, మార్కాపూర్-523316. 17. డోర్ నెం: 29-37-48 ఏలూరు రోడ్, విజయవాడ-2.
18 77/1, కల్యాణ్ బిల్డింగ్స్, బాలేపేట, బెంగుళూరు-53.

దీపావళి సందర్భాన
మీకివే మా శుభాకాంక్షలు

'ఫ్యాషన్ హాల్'
స్టేషన్ రోడ్,
ఖమ్మం.

*

రెడీమేడ్ దుస్తులు,
పాదరక్షలు,
పండుగ ముస్తాబులకు
అవసరమైన అన్ని
వస్తువులకు కేంద్రం
'ఫ్యాషన్ హాల్'

నమ్మా! నువ్వు తెల్లారే లేచి ఆంజనేయ స్వామికి నూట ఎనిమిది ప్రదక్షిణాలు చెయ్యి. నీరోగం చేత్తో తీసినట్లు పోతుంది. ఒరే కుర్రకుంకల్లారా! మీరంతా రోజు నూట ఎనిమిది ప్రదక్షిణాలు ఆంజనేయ స్వామికి చేయండి. మీ కందరికీ ఫస్టు క్లాసులు రాకపోతే నా పేరు మారుపేరెట్టండి" అంది సవాలుచేస్తూ.

"నీదెలాగూ మారుపేరే" అన్నాడొక కొంటె కుర్రాడు. వాడి మీద కెగిరి ఒక జల్ల కాపి అందుకుంది శారంగం అత్తయ్య.

అంతా బెదిరి ఎవరి దారిన వారెళ్ళిపోయారు. ఈ గొడవ మూలంగా రికార్డుల కార్యక్రమం అరగంట ఆలస్యంగా మొదలైంది. ఆ వార రాత్రి తొమ్మిదిన్నర వరకు పాటలు వినిపించి కసి తీర్చుకుంది శారంగం అత్తయ్య.

రోజులు గడుస్తున్న కొద్ది అందరికీ ఆ ధ్వని నరకప్రాయం అయిపోయింది. కాని ఎలా నివరించాలో అర్థం కాలేదు. కొన్ని రికార్డులు బీటలు పడి ఒకే మాట పదిసార్లు పలికినా, అది తిరగడంలో వేగం తగ్గుతూ, హెచ్చుతూ, పిచ్చి కూతలువస్తున్నా, దాన్నిఆమెపట్టించుకోదు. ఏదో ఒక ధ్వని ప్రసారమౌతూనే వుండాలి అదే భక్తిసారం. కాదని ఎవరైనా అంటే మీద పడి కరిచేస్తుంది. పోలీసు రిపోర్టు ఇస్తే, విషయం అసహ్యంగా మారిపోతుంది. ఓర్వలేక చేసినట్లు శారంగం అత్తయ్య నోట్లో పడాలి. అదే అందరికీ భయం!

వర్ధనమ్మగారికి మరీ ఆరోగ్యం పాడయింది. ఎప్పుడైనా రేడియో పెట్టుకుని కమ్మని సంగీతం వినేది. ఆ భాగ్యానికి నోచుకోలేదిప్పుడు.

'వాతావరణ కాలుష్యం దేహారోగ్యాన్ని చెడగొడుతుంది.'

'ధ్వని కాలుష్యం మనిషి మనసుమీద దెబ్బతీస్తుంది.'

వర్ధనమ్మ తువ్వాలు చెవులకు కట్టుకుని మంచం మీద అడ్డంగా పడుకుని వుండిపోతోంది. అసలే జనాభా ఎక్కువ! ఎప్పుడూ ఒకరో, యిద్దరో పిల్లలు ఆరున్నొక్కరాగంలో ఆలాపన చేస్తూనే వుంటారు ఆ వీధిలో. భక్తి పేరెత్తినా, దేవుడిపేరెత్తినా అంతే. భయపడి పారిపోయే పరిస్థితి వచ్చింది. పెద్దలంతా కలసి పరోక్షంగా శారంగం అత్తయ్యకు చెప్పి చూశారు. అందర్నీ చుట్టేసి నానా మాటలు అంది.

ఒక్క పూటైనా ఆ సమయంలో కరెంటుపోతే బాగుండునని వర్ధనమ్మ దొడ్లో తులసికోట దగ్గర వుస్సురంటూ కూర్చునేది. మగాళ్ళు బయటకెళ్ళి పది దాటాకే యింటికొచ్చే ఏర్పాటు చేసుకున్నారు.

రోజులు గడుస్తున్న కొద్దీ బ్రతుకు దుర్భరమైంది. భక్తి మనుష్యుల్ని ఇంతగా బాధించగలదని అప్పటిదాకా చాల మందికి తెలీదు. ఇప్పుడు తెలిసినా చేసేదేముంది? నిజంగా దేముడంటే, వీళ్ళకి వున్నది నిజమైన భక్తి అయితే దానికి భయమెందుకు? కాని సామాన్యులకందరికీ వుండేది భయమేకాని, భక్తికాదు.

పట్నవాసాలలో ఎన్ని కష్టాలొచ్చినా వున్న యిల్లు వదిలిపోవడానికి కుదరదు. మరోటి వెంటనే దొరక్కపోవటమే దానిక్కారణం.

ఆ రోజు అందర్నీ ఆశ్చర్యంలో ముంచేస్తూ రికార్డులు లేకుండానే తెల్లారింది. అంతా హమ్మయ్య అనుకుని మెచ్చగా కాఫీలు తాగి, ఏమిటి విశేషం అని ఎవరికివారే మనసులో అనుకుంటూ బయటపెట్టకుండా, ఏ క్షణాన్నైనా మూడింతలు శబ్దంతో-

'కౌసల్య సుప్రజారామా' అంటూ కర్ణభేరి బద్దలు కొట్టేస్తుందని ఎదురు చూస్తున్నారు. కాని ఆ రోజు పాటలు వినిపించలేదు. ఆ నిశ్శబ్దం అందరికీ ఎలాగో అనిపించింది. సుమారుతొమ్మిది గంటల ప్రాంతంలో ఎవరో గుళ్ళోకి వెళ్ళి చూస్తే శారంగం అత్తయ్య ఒళ్ళు తెలియని జ్వరంతో పడివుంది. అందరూ ఒక్కసారిపశ్చాత్తాపపడిపోయారు. రమేష్ సైకిల్ తీసుకెళ్ళి ఏవో రెండు మాత్రలు పట్టుకొచ్చాడు. పక్కనున్న పరమేశ్వరి కాఫీ కలిపివ్వబోతే— వర్ధనమ్మ గ్లాసుతో పాలు తెచ్చి యిచ్చింది. ఆ ఒక్కరోజు అంతా శారంగం అత్తయ్యమీద ఎంతో సానుభూతి చూపించారు.

"ఏదో ఆ బాధ వినలేక గాని, ఆమె మీద మనకేమిటి కోపం? ఏమోలే వంటరి ప్రాణి" అని ఒకరంటే—

"ఏమోనమ్మ దేవుడు. భక్తి తప్ప మరోటి ఎరగదు" అంటూ మరొకరు వంత పాడారు. ఆమె జుట్టు విరబోసుకుని శివతాండవం చేయటం ఆ సమయంలో అంతా ప్రక్కకి పెట్టేశారు.

తారంగం అత్తయ్యకి జ్వరం తగ్గలేదు. ఒకటే తల నొప్పి. ఒళ్ళంతా నొప్పులు. భారం. అంతా కలిసి ఆమెకే లోటూ లేకుండా మందులు వేసినా, జ్వరం ఆ రోజంతా తగ్గలేదు. ముఖ్యంగా రమేష్, రాజు మరీ దగ్గరే వుండి పోయారు. తారంగం కళ్ళు తెరిస్తే వీళ్ళే కనిపిస్తున్నారు.

నలుగురూ మాట్లాడితే ఆ శబ్దం భరించ లేకుండా ఆమె వారించింది. ధ్వనిలో వుండే బాధ ఆమెకు అప్పుడు కాస్త అర్థమయిందేమో — తలకు గుడ్డ కట్టుకుని నిశ్శబ్దంలో పడుకుంది. ఆమెకు వొంట్లో బాగుండలేదని అంతా నెమ్మదిగా మాట్లాడుకోసాగారు. మర్నాడు పూర్తిగా తగ్గలేదు కాని, కాస్త కళ్ళుతెరిచింది

ఆమె మనసులో పీకుతున్న విషయం బయటపెట్టింది "నాయనా రాజా!నిన్నంతా స్వామికి ఒక్క పాటైనా వినిపించలేదు. స్వామి నా అపరాధం మన్నిస్తాడో లేదో" అంది. రాజుగుండెల్లో రాయి పడింది. మళ్ళీ మొదలవుతుంది గొడవ. నిన్నటి నుంచి హాయిగా వుంది. అసలు రాజు. రమేష్ అంత కష్టపడి సేవలు చేయడానికి కారణం అదే.మెల్లిగా ఆమె అనుగ్రహం సంపాదించి, ఈ పాటల గోల తగ్గించుకుని చదువుకుందామని. అందుకే రాజు వెంటనే నిరుత్సాహపడలేదు.

"అలాగే అత్తయ్యగారూ కనీసం ఈ రోజు సాయంత్రంఒక్కపాటైనా-వేద్దాం" అన్నాడు.

"మా నాయనే,మా తండ్రే" అంటూ పొంగిపోయింది.

ఆ రోజు సాయంత్రం ఒక్కపాటకే తారంగం అత్తయ్య తలనొప్పి పెరిగి పోయింది. 'చాల్లే' అంది భరించలేక.

అంతే. నాలుగురోజులజ్వరంతో తీసుకుని నెమ్మదిగా లేచింది తారంగం అత్తయ్య.

ఇప్పుడు రాజు. రమేష్. పరమేశ్వరి. వర్ధనమ్మ ఆమెకు బంధువులైనారు. ఎదుటివారికష్టాల్ని ఆలోచించగలిగినప్పుడే గ్రహించ గలిగినప్పుడే మనిషి గొప్ప అని తెలుసుకుంది. తనకోసం అందరూ పడిన తాపత్రయం ఆమెలో మార్పు తీసుకొచ్చింది. వాళ్ళందరిలోను ఆమెకు రాముడు కన్పించాడు.

మర్నాడు అంతా ఎదురు చూస్తున్నారు తారంగం అత్తయ్య ఏం చేస్తుందా అని.


ఆమె ఒక్క సుప్రభాతం వేసి కట్టేసింది.

సాయంత్రం ఆరు గంటలకు 'శేష శైలా వాస' అంటూ ఒక్కపాట మాత్రం వేసింది.

అందరూ ఆశ్చర్యపోయినా- గుడిలోని దేవుడు మాత్రం ఆనందంగా పాట విన్నాడు.

●


నరముల బలహీనత, గుప్త రోగములు, చర్మ వ్యాధులు, మొలలు, సెక్స్ బలహీనతలకు ఉత్తమ చికిత్స చేయబడును.



పరిక్రొత్త శక్తి, యవ్వనము సుఖదాంపత్య జీవితమునకు పెండ్లి ముందు, పెండ్లి తర్వాత సంప్రదించండి.

Dr. Z. H. ROY (Govt. Regd)

Dr. K. Kesava Rao (Govt. Regd)

ఆసియా క్లినిక్

R. T. C. X Roads, సంధ్య టాకీస్ ఎదుట, హైదరాబాద్-500 020 (ఆం.ప్ర)

బ్రాంచి : కృష్ణా టాకీస్ వద్ద, కడప-1.

(ఆదివారం సెలవు లేదు. సంప్రదించండి)

SIVAJI / 606 /81